W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

21-3-2025



## ధర్మ రక్షణ కోసం నిరంతర కృషి

- పనిచేసే వారికే పదవులు
- కాషాయ జెండా గడపగడపకు
- స్థానిక ఎన్నికల్లో విజయం లక్ష్యం
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి

03



04

పదవ తరగతి పరీక్షలు

## ప్రతి విద్యార్థికి ఒక మైలురాయి

నేటి నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రతి విద్యార్థికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో ప్రాధాన్యతను గల పదవ తరగతి పరీక్షలు రేపటి నుండి ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని కలెక్టర్ తెలిపారు.

# 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతోంది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లక్ష్యంతో, ప్రతి ఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించే దిశగా చర్యలు చేపడు తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈ లక్ష్యంలో భాగంగా గురువారం ఖమ్మం జిల్లాలోని పెనుబల్లి, కల్లూరు మండలాల్లో పర్యటించిన ఆయన, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారం భోత్సవాలు నిర్వహిం చారు.

ఖమ్మం, మహా



## జర్నలిస్టుల సంక్షేమమే టీడబ్ల్యూజెఎఫ్ లక్ష్యం

జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా టీడబ్ల్యూజెఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) పనిచేస్తుందని, రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక పోరాటాలు నిర్వహించి, ఎన్నో విజయాలను సాధించడం టీడబ్ల్యూజెఎఫ్‌తోనే సాధ్యమైందని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

05

# 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యం



## రైతులకు రుణమాఫీ, యువతకు స్వయం ఉపాధి

దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా 20,676 కోట్ల రైతు రుణాలను మాఫీ చేసినట్లు మంత్రి తెలిపారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్, ఎకరానికి 12 వేల రైతు భరోసా కింద మొదటి విడత 6 వేల రూపాయలను నెలాఖరులోగా అందజేస్తామని హామీ ఇచ్చారు. యువత కోసం 'రాజీవ్ యువ వికాసం' పథకం ద్వారా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 5 వేల మందికి 50 వేల నుంచి 4 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఆర్థిక సహాయం

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నాలుగు విడతల్లో ఆర్థిక సహాయం అందిస్తామని మంత్రి వివరించారు. “ఫౌండేషన్ తర్వాత లక్ష రూపాయలు, కిటికీల దశలో లక్ష 25 వేలు, స్లాబ్ దశలో లక్ష 75 వేలు, పూర్తయిన తర్వాత లక్ష రూపాయలుమొత్తం 5 లక్షల సహాయం అందుతుంది” అని తెలిపారు. పైలట్ గ్రామాల్లో పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి ఇండ్లు మంజూరు చేస్తామని, అటవీ భూముల వివాదాలను 20 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## సీతారామ ప్రాజెక్టు కాల్వల నిర్మాణం

సీతారామ ప్రాజెక్టు కాల్వల కింద తూము నిర్మించి రామచంద్రాపురం, ఎరుగట్ల గ్రామాల చెరువులను నింపేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





- పేదల కలలను సాకారం చేసే ప్రణాళిక
- సంక్షేమంతో అభివృద్ధి దిశగా ముందడుగు
- ఉగాది నుంచి సన్న బియ్యం సరఫరా
- రైతుల రుణమాఫీ, యువతకు స్వయం ఉపాధి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పెనుబల్లి మండలం రామచంద్రాపురంలో ఇందిరమ్మ గృహ నిర్మాణానికి, 87 లక్షల రూపాయల ఎస్టీపీ నిధులతో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, “ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూనే పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు అన్ని వర్గాల పేదల అభ్యున్నతే లక్ష్యం” అని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో గత ప్రభుత్వ పొరపాట్లను సరిదిద్దుతున్నామని మంత్రి వివరించారు. “ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోనే 57,626 ఉద్యోగాలను భర్తీ చేశాం. మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణానికి 5,450 కోట్లు ఖర్చు చేశాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచాం. ఉగాది నుంచి రేషన్ కార్డుల కింద సన్న బియ్యం సరఫరా చేస్తాం” అని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతోంది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లక్ష్యంతో, ప్రతి ఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈ లక్ష్యంలో భాగంగా గురువారం ఖమ్మం జిల్లాలోని పెనుబల్లి, కల్లూరు మండలాల్లో పర్యటించిన ఆయన, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.

ఖమ్మం, మహా



# ధర్మ రక్షణ కోసం నిరంతర కృషి

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ నెల్లూరి కోటేశ్వరరావు, ధర్మ రక్షణ, ప్రజా శ్రేయస్సు, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని శ్రీరామచంద్రుని సన్నిధిలో ప్రమాణం చేశారు. పార్టీ అధిష్టానం తనపై ఉంచిన గౌరవప్రదమైన బాధ్యతలకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన, జిల్లాలో బీజేపీ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. ఖమ్మం, మహా

పనిచేసే వారికే పదవులు

కాషాయ జెండా గడపగడపకు

స్థానిక ఎన్నికల్లో విజయం లక్ష్యం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు

## పనిచేసే వారికే పదవులు

పార్టీ సిద్ధాంతాల కోసం కష్టపడే కార్యకర్తలకు, నాయకులకే జిల్లా నాయకత్వం పదవులు, బాధ్యతలు కట్టబెడుతుందని కోటేశ్వరరావు స్పష్టం చేశారు. డాంబికంతో ఏమీ చేయకుండా నాయకత్వం ఆశించే వారు తమ శైలిని మార్చుకోవాలని హెచ్చరించిన ఆయన, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీలో మార్పు తప్పనిసరని ఉద్ఘాటించారు. "పనిచేసే వారికి గౌరవం ఇవ్వడంలో ఎటువంటి రాజీ ఉండదు. ఫలితాలు చూపించాల్సిన అవసరం ఇప్పుడు పార్టీకి ఎంతైనా ఉంది," అని ఆయన అన్నారు.



## స్థానిక ఎన్నికల్లో విజయం లక్ష్యం

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలాన్ని చాటేందుకు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన నాయకులు, కార్యకర్తలను కోరారు. త్వరలో కార్యచరణ ప్రణాళికను ప్రకటిస్తామని చెప్పిన కోటేశ్వరరావు, ప్రతి క్షణం దేశ సేవకు అంకితం చేసి, ప్రజల విశ్వాసం చొరగొనాలని పిలుపునిచ్చారు. "సాంకేతికతను బలంగా వినియోగించుకుని, ప్రజలకు సంక్షేమ పథకాలను చేరవేయాలి. పార్టీ కుటుంబంగా ఐక్యంగా నడిస్తేనే విజయం సాధ్యం," అని ఆయన ఉద్ఘాటించారు.

## విమర్శలను స్వాగతిస్తూ

విమర్శలను స్వాగతించి, వాటిని పరిష్కరించే మార్గాలను అన్వేషించాలని కోటేశ్వరరావు సూచించారు. "విమర్శలు మన దృఢ నిశ్చయాన్ని పెంచుతాయి. ప్రతి నాయకుడు, కార్యకర్త దీన్ని గుర్తుంచుకోవాలి," అని ఆయన పేర్కొన్నారు. చివరగా, "మనం చరిత్ర సృష్టించే సామర్థ్యం ఉన్నవాళ్లం. ప్రజలపై నమ్మకంతో, సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో ముందుకు నడుద్దాం," అని ఆయన ఆహ్వానించారు.ప్రసంగం ముగింపులో ఆత్మీయ సమ్మేళనం త్వరలో నిర్వహిస్తామని చెప్పిన కోటేశ్వరరావు, "జై శ్రీరామ్, భారత్ మాతాకీ జై" అంటూ నినాదాలతో సభను ముగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసంపూడి రవీందర్, కొండపల్లి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాషాయ జెండా గడపగడపకు

కాషాయ జెండాను చేతిలో పట్టుకోవడం కాదు, దాని ఆవశ్యకతను ప్రతి గడపకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల గుండెలను తాకేలా ప్రచారం చేయాలని సూచించిన కోటేశ్వరరావు, ఇప్పటివరకు టైంపాస్‌తో కాలం గడిపిన వారు స్వభావం మార్చుకోవాలని, లేకుంటే ఇంటివద్దే ఉండాలని ఆదేశించారు. "ప్రతి కార్యకర్త జెండా ఉన్నతిని ప్రజలకు వివరించాలి. ఇకనుంచి అలసత్వానికి తావు లేదు," అని ఆయన హెచ్చరించారు.

మహా పత్రిక
ANN తెలుగు

# పదవ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థికి ఒక మైలురాయి

## పదవ తరగతి విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం , మార్చి 20 మహా :** నేటి నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రతి విద్యార్థికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో ప్రాధాన్యతను గల పదవ తరగతి పరీక్షలు రేపటి నుండి ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని కలెక్టర్ తెలిపారు. పది పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి మైలురాయి అని, ఈ మైలురాయిని అధిగమించడానికి మీరు ఎంత దృఢంగా నిలబడతారో తదుపరి మీ ఉజ్వల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఈ పరీక్షల సమయంలో ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడం ద్వారా విజయం సాధించగలరని ఆయన తెలిపారు. పరీక్షల్లో విజయానికి ప్రణాళిక బద్ధంగా చదివి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలు అంటే భయపడకుండా అన్ని ప్రశ్నలకు మంచిగా స్పష్టంగా సమాధానాలు రాయాలని సూచించారు. మానసిక ఒత్తిడిని అధిగమించి, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లాలో 73 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 12,282 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు 73 మం ది చీఫ్ సూపరిం టెండెంట్లు, ఐదుగురు ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఏడుగురు రూట్ అధికారులు. 73 మంది డిపార్టుమెంటల్ అధికారులు, 26 మంది సెంటర్ కస్టోడియన్లు, 73 మంది సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. ప్రశ్నపత్రాల రవాణా, పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిళ్లను పోస్టా ఫీసులకు చేరవేసేందుకు పోలీసు బందోబస్తు, పరీక్ష కేంద్రాల వద్ద సిసి కెమెరాలు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, మాల్ ప్రాక్టీస్ ను నిరోధించేందుకు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసి వేసే విధంగా తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులందరూ పరీక్షా కేంద్రాల వద్దకు సకాలంలో చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్ సర్వీస్ లు నడిపేలా ఆర్టీసీ అధికారులు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయడానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులందరూ 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా రాయాలని తద్వారా నూరు శాతం ఫలితాలు సాధించి రాష్ట్రంలో ఉత్తీర్ణత శాతంలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు చారిత్రాత్మకం



**మధిర మార్చి 20 మహా:** ఎస్సీ వర్గీకరణ బిల్లులను చట్టసభలో ఆమోదించడం చారిత్రాత్మక విషయమని, దేశ చరిత్రలోనే ఇలాంటి బిల్లును చట్టబద్ధత చేయుటకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి ధన్యవాదాలు అని మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ పేర్కొన్నారు గురువారం మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లులను చట్టసభలో ఆమోదించడం చారిత్రాత్మక విషయమని, దేశ చరిత్రలోనే ఇలాంటి బిల్లును చట్టబద్ధత చేసింది తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు,. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయంపై ఎన్నడు కేంద్రంతో చర్చలు జరపలేదని నామ మంత్రంగా అసెంబ్లీలో తీర్మానం చేసి పంపించినదని మళ్లీ ఆ విషయం పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపల సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా తెలంగాణ లో ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేసి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింపజేసినటువంటి ఘనత కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకే దక్కుతుందని కొనియాడినారు.

# జేవిఆర్ ఓసిలో సెక్యూరిటీ జమేదర్ జన్మదిన వేడుక



**సత్తుపల్లి, మార్చి 20: మహా:** మండల పరిధిలోని జలగం వెంగళరావు ఉపరితల గనిలో విధులు నిర్వహిస్తున్న షిఫ్ట్ సెక్యూరిటీ జమేదార్ బందెల.విజయేందర్ జన్మదిన వేడుకలు తోటి ప్రభుత్వ,ప్రవేట్ సెక్యూరిటీ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజయేందర్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిబ్బందికి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో జమేదర్ మల్లేష్, సెక్యూరిటీ గార్డులు చిరు కోటి.సంజీవ్, సురా సురేష్, కొండేటి షట్రక్ బాబు, జి.రత్నం, బుగ్గ సురేష్, ప్రైవేట్ సూపర్వైజర్లు గుర్రం రామకృష్ణ, కొక్కెరగడ్డ నగేష్, నక్క శ్రీనివాస్, సెక్యూరిటీ గార్డులు అన్వేష్, పాలకుర్తి లక్ష్మయ్య, లక్ష్మీనారాయణ, పట్రా రాజా, శివ, కాకి రాజేష్, అధిక సంఖ్యలో సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన భీమిరెడ్డి



**కూసుమంచి, మార్చి 20, మహా:** నేలకొండపల్లి మండలం మండ్రాజుపల్లి గ్రామానికి చెందిన నెల్లూరి భద్రయ్య భద్రమ్మ మనవడు నెల్లూరు చిరంజీవి విరాజ్ నందన్ అన్న ప్రసన్న వేడుక కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీలు బానోతు శ్రీనివాస్ నాయక్, జూకూరి గోపాల్ రావు, బోడా మంగీలాల్ నాయక్, వజ్జా రమ్య చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మోదుగు వీరభద్రం, మాజీ సర్పంచ్ చాట్ల పరశురాం, విష్ణు,కందునూరి ఏడుకొండలు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొని నెల్లూరు వినోద్ కుమార్ సాయి చాందిని ల కుమారున్ని ఆశీర్వదించారు.

# మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తి ఆదర్శం

**కారేపల్లి, మహా:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తి ప్రతి మహిళకు ఆదర్శమని ఐద్వా మండల నాయకురాలు కేసగాని నీలిమ అన్నారు. గురువారం కారేపల్లి మండలం గాంధీనగర్ లో ఐద్వా ఆధ్వర్యంలో వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం 3 వర్ధంతి సభ ఈసం లక్ష్మి అధ్యక్షతన జరిగింది. మల్లీ స్వరాజ్యం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేసగాని నీలిమ మాట్లాడుతూ తెలంగాణలో భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం వీరోచితంగా పోరాడి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందన్నారు. నేటికీ సమాజంలో మహిళలు వివక్షకు గురవుతున్నారని, మహిళా చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మహిళలకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని మహిళలకు అన్ని రంగాలలో ఆర్థిక చేయుత ఇవ్వాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మల్లు స్వరాజ్యం పోరాటాలను ఆదర్శంగా తీసుకోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు కు ఉద్యమించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు కె.జ్యోతి, ఎస్.నాగమణి, కె.పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు..



## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు



**కారేపల్లి, మహా:** ఇంటర్మీడియేట్ పరీక్షలు గురువారంతో ప్రశాంతంగా ముగిశాయి. ఈనెల 5వతేదీ నుండి ప్రారంభమైన పరీక్ష లు కారేపల్లి లోని తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణకు కేంద్రాలకు విద్యార్థులకు కావాల్సిన కనీస మౌళిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించినట్లు ఆయా సెంటర్ల చీఫ్ సూపరెండెంట్స్ తెలిపారు. పరీక్షలు మొదలైనప్పటి నుండి ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముగియటంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా ఉండగా ఉన్నత విద్యలో తొలిమెట్టుగా చెప్పుకునే ఇంటర్ పరీక్షలు రాయటం పూర్తి కావటంతో విద్యార్థుల ఆనందాలకు అవధుల్లేకుండా పోయింది. పరీక్ష కేంద్రాల నుండి బయటకు వస్తూ ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు ఆనంతరం ఇంటర్ చదువు పూర్తి చేసుకొని ఎవరి ఇంటికి వారు వెళుతున్న తరుణంలో ఒకరికొకరు. ఆలింగనం చేసుకొని (నేస్తాలకు) వీడ్కోలు చెప్పుకున్నారు.

## బడ్జెట్లో విద్యా రంగాన్ని విస్మరించిన ప్రభుత్వం




**కారేపల్లి, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ట బడ్జెట్లో విద్యారంగాన్ని విస్మరించడం జరిగిందని పిడిఎస్ యూ జిల్లా నాయకులు స్టాలిన్ విమర్శించారు.విద్యా రంగానికి కేటాయించిన బడ్జెట్ పట్ల గురువారం కారేపల్లి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30% విద్యా రంగానికి బడ్జెట్ నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా విద్యారంగానికి కనీసం 15% నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కూడా జిల్లాలో ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఏర్పాటుపై అసెంబ్లీ వేదికగా ప్రకటన చేయకపోవడం సిగ్గుచేటన్నారు.తక్షణమే బడ్జెట్ ప్రతిపాదనను సవరణ చేసి ప్రొఫెసర్ కొఠారి కమిషన్ ప్రతిపాదించిన విధంగా రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులను కేటాయించాలన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటుకు స్థానిక మంత్రులు స్పందించాలని లేకపోతే విద్యార్థుల నిరసనలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు రాము,మహేష్,వంశీకృష్ణ,రాజు,రాకేష్,సురేష్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**మధిర మార్చి 20 మహా:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నేటి నుండి ప్రారంభమవుతాయని పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని మధిర పట్టణం లోని 4 పరీక్షా కేంద్రాలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిరిపురం పరీక్షా కేంద్రం నందు పరీక్షల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ తెలిపారు మధిర టౌన్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (సీపీఎస్) నందు 180, టీవీఎం ఉన్నత పాఠశాల నందు 230 మంది, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు 160 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (హరిజన వాడ) నందు 160 మంది ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిరిపురం నందు 257 మంది మొత్తంగా మధిర మండలం నుంచి 1049 మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరవుతున్నారని ఆయన తెలిపారు అన్ని పరీక్షా కేంద్రాలలో త్రాగునీటి వసతి, ఫర్నిచర్, ఏర్పాట్లు చేస్తూ, వైద్య సిబ్బందిని, పరీక్ష నిర్వహణ సిబ్బందిని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ సిబ్బంది ని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్మెంటల్ ఆఫీసర్స్ గా తోట నరసింహారావు, మురళీమోహన్, డి వెంకటేశ్వర్లు, విజయశ్రీ, సాధు సమాధానం, కొమ్ము శ్రీను, వెంకట్రావమ్మ, స్వప్న, నారాయణ దాస్, వీరయ్య, కస్టోడియన్ ఎస్ కె నాగూర్ వలి, సి సెంటర్ కస్టోడియన్ పోలె సుధాకర్ తదితరులు బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు అందరూ సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి 5 నిముషాల వరకు మాత్రమే లోపలికి అనుమతి ఉంటుందని, ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు ధరించి రాకూడదని తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమమే టీడబ్ల్యూజెఎఫ్ లక్ష్యం

జర్నలిస్టులందర్ని ఐక్యం చేస్తున్నాం

ఖమ్మం జిల్లాలో నెంబర్ వన్ స్థానం మనదే అవుతుంది..

టీ డబ్ల్యు జెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. రాజశేఖర్

జర్నలిస్టుల కోసం అనేక పోరాటాలు నిర్వహించాం: శ్రీనివాస్ రెడ్డి

కూసుమంచిలో ఉత్సహంగా జర్నలిస్ట్ ల సభ్యత్వ నమోదు కార్యక్రమం...



**కూసుమంచి, మార్చి 20, మహా:** జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా టీ డబ్ల్యూ జె ఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) పనిచేస్తుందని, రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక పోరాటాలు నిర్వహించి, ఎన్నో విజయాలను సాధించడం టీడబ్ల్యూజెఎఫ్ తోనే సాధ్యమైందని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్.ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్ లో జరిగిన టిడబ్ల్యూజెఎఫ్ సభ్యత కార్యక్రమం సీనియర్ జర్నలిస్ట్ లు పెండ్ర అంజయ్య, ఉల్లోజు కర్ణబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనియన్ నాయకులు, జర్నలిస్ట్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో, జిల్లాలో జర్నలిస్టుల సమస్యల కోసం, వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ విజయాలు సాధిస్తున్న సంఘం టీడబ్ల్యూజెఎఫ్ సంఘం మాత్రమేనని అన్నారు. ఈ సంఘం ద్వారా అనేక విజయాలు సాధించామని గుర్తు చేశారు. ముఖ్యంగా జర్నలిస్టుల ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం అనేక పోరాటాలు నిర్వహించి, అందులో విజయం సాధించామని తెలియజేశారు. అలాగే ఆర్టీసీ బస్సులో, ఏసీ బస్సులను జర్నలిస్టులకు సౌకర్యం కల్పించింది టీ డబ్ల్యూజెఎఫ్ అని గుర్తు చేశారు. జర్నలిస్టుల హెల్త్ విషయంలో కార్పొరేట్ వైద్యంతో పాటు, ప్రభుత్వ హాస్పిటల్ లో కూడా మెరుగైన వైద్యం చేయించడం కోసం సంఘం పోరాటం చేయడంతో, వారి పోరాట ఫలితంగా ప్రభుత్వం సిఫారసులు చేయడం జరిగిందని అన్నారు.

**జర్నలిస్టుల ఐక్యతతోనే ఏదైనా సాధ్యం : ఖదీర్..**

జర్నలిస్టులందరు ఐక్యతతో ఉంటే ఏదైనా సాధించడం ఖాయమని, జర్నలిస్టులు అందరూ ఐక్యంగా ఉండాలని, ఒకే గొడుగు కిందకు రావాలని వి6 జిల్లా స్టాఫ్ రిపోర్టర్, సంఘం నాయకులు ఖదీర్ పిలుపునిచ్చారు. ఈ సంఘం ఎల్లప్పుడూ మీకు తోడ్పాటు అందిస్తుందని, మండలంలోని నూతనంగా సభ్యత్వం తీసుకున్న వారికి టి డబ్ల్యూజెఎఫ్ ఎల్లప్పుడూ మీకు అండదడలుగా ఉంటుందని వారు హామీ ఇచ్చారు. కొత్తగా యూనియన్లో చేరిన వారిపై కొందరు జర్నలిస్టులు తప్పుడు ప్రచారం చేస్తే కచ్చితంగా ఊరుకునేది లేదని, తరువాత జరిగే పరిణామాలకు వారే బాధ్యులు అవుతారని హెచ్చరించారు.

## ఉత్సాహంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం..

కూసుమంచి మండలంలో టీడబ్ల్యు జె ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. మండలంలో వివిధ పత్రికల్లో పని చేస్తున్న 18 మంది జర్నలిస్టులకు టీడబ్ల్యూజెఎఫ్ నూతన సభ్యత్వలను రాష్ట్ర, జిల్లా నాయకత్వం అందజేశారు. టి డబ్ల్యు జే ఎఫ్ సీనియర్ సభ్యులు కర్ణబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా నాయకులు వేగినాటి మాధవరావు,జానీ, సుభానీ, మండల సభ్యులు పెండ్ర అంజయ్య, ఎస్. గోవిందరెడ్డి, పందిరి వెంకట్ రెడ్డి,గరిణి నాగేశ్వరరావు, ఎండీ. రంజాన్ అలీ, వడ్డెబోయిన వెంకయ్య, కొండా శ్రీనివాస్, భూక్య రాజేష్, మెడవరపు రామబ్రహ్మం, కొలికపొంగు సతీష్, వి. జనార్ధన్, వెంకటేశ్వర్లు, కొమ్ము వెంకటేష్, పోశం నాగార్జున, రాయబారపు రమేష్, ఎస్. కె. జాఫర్, తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ స్థాయి జర్నలిస్టుల కోసం పోరాటం చేస్తున్నాం: సాగర్

ఖమ్మం జిల్లాలో టీడబ్ల్యూజెఎఫ్ సంఘం ఆధ్వర్యంలో పట్టణ స్థాయి జర్నలిస్టుల తో పాటు గ్రామీణ స్థాయి జర్నలిస్టుల కోసం పోరాటం చేస్తున్నామని, ఈ పోరాట ఫలితంగా సక్సెస్ కూడా చూస్తూనే ఉన్నామని అన్నారు. గతంలో ఏ సంఘం కూడా గ్రామీణస్థాయి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేయలేదన్నారు. మా పోరాటానికి మండల స్థాయిలో జర్నలిస్టుల సపోర్టు మాకు ఉంటే, మీ పోరాటం తోడు ఉంటే జయించలేనిదేమి ఉండదన్నారు. మీ అందరికి తోడుగా ఉంటామని హామి నిచ్చారు.



# 'వన్‌నేషన్ వన్‌ఎలక్షన్‌తో దేశం బలోపేతం

- భారతదేశ భవిష్యత్తును మార్చే ఒక శక్తివంతమైన ఆలోచన
- ఆర్థిక లాభాలు దీర్ఘకాలిక ప్రయోజనాలు పెరుగుతాయి
- అధికారులు అభివృద్ధి పనులపై దృష్టి పెడతారు
- ప్రభుత్వం ఐదేళ్ల పాటు అభివృద్ధి పనులపై దృష్టి
- బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు శీధర్ రెడ్డి



**ఖమ్మం - మహా:** వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే సంస్కరణ భారతదేశ ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే, దేశ ఆర్థిక వనరులను సమర్థవంతంగా వినియోగించే, అభివృద్ధి పనులను వేగవంతం చేసే ఒక గొప్ప అడుగు అని బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం నాడు ఖమ్మం నగరంలో వీడియోస్ కాలనీ రామాలయం ప్రాంగణంలో "వన్ నేషన్ వన్ ఎలక్షన్" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. "సమ్మానిత బిజెపి కార్యకర్తలు, ఈ రోజు మనం ఇక్కడ ఒక గొప్ప లక్ష్యం కోసం, ఒక విప్లవాత్మక సంస్కరణ కోసం సమావేశమయ్యాము. అదే 'వన్ నేషన్ వన్ ఎలక్షన్'. ఈ సంస్కరణ భారతదేశ ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే, దేశ ఆర్థిక వనరులను సమర్థవంతంగా వినియోగించే, అభివృద్ధి పనులను వేగవంతం చేసే ఒక గొప్ప అడుగు.ఎందుకు "వన్ నేషన్ వన్ ఎలక్షన్"?మన దేశం ఒక అద్భుతమైన ప్రజాస్వామ్య వ్యవస్థను కలిగి ఉంది. ఇక్కడ ఎన్నికలు ఒక పండుగలా జరుగుతాయి. కానీ, ఈ ఎన్నికలు తరచూ జరగడం వల్ల ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నాయి. ప్రతి రెండు, మూడు సంవత్సరాలకు ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతూ ఉంటాయి. దీనివల్ల ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల నిర్వహణలోనే నిమగ్నమై, అభివృద్ధి పనులు వెనకబడిపోతున్నాయి. ఆర్థిక వనరులు వృథా అవుతున్నాయి. పరిపాలనా సామర్థ్యం దెబ్బతింటోంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' ఒక ఆదర్శవంతమైన పరిష్కారం.మీరు గమనిస్తే, ఒక లోక్‌సభ ఎన్నికలకు సుమారు 4,500 కోట్ల రూపాయలు ఖర్చవుతాయి. ఒక్కో రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు వేల కోట్ల రూపాయలు వెచ్చించబడతాయి. ఈ ఖర్చును ఒకేసారి ఎన్నికల ద్వారా సగానికి తగ్గించవచ్చు. ఆదా అయిన ఈ డబ్బును మనం ఏ విధంగా ఉపయోగించవచ్చో ఆలోచించండి అని వివరించారు. గ్రామీణ రోడ్లను బాగు చేయవచ్చు. ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించవచ్చు. ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించవచ్చు. రైతులకు సాగునీటి సౌకర్యాలు అందించవచ్చు. ఇవన్నీ సాధ్యమవుతాయి అన్నారు. కానీ, ఎన్నికలు తరచూ జరగడం వల్ల అధికారులు, ప్రజాప్రతినిధులు రాజకీయ కార్యకలాపాల్లో మునిగిపోతారు. దీనివల్ల స్థానిక సమస్యలు విస్మరించబడతాయి. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' అమలైతే, ఎన్నికల ఒత్తిడి తగ్గుతుంది. ప్రభుత్వం ఐదేళ్ల పాటు అభివృద్ధి పనులపై దృష్టి కేంద్రీకరించగలదు. మనం ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఈ సంస్కరణ కేవలం రాజకీయ ఎజెండా కాదు. ఇది దేశ ప్రజల జీవనోపాధిని మెరుగుపరిచే, వారి భవిష్యత్తును సురక్షితం చేసే ఒక గొప్ప ఆలోచన. మన ఖమ్మం ప్రాంతంలో వ్యవసాయం అభివృద్ధి చెందాలంటే, రైతులు సంతోషంగా ఉండాలంటే, ఈ సంస్కరణ ఒక కీలకమైన అడుగు. ఎన్నికల కారణంగా అర్ధంతరంగా ఆగిపోయే ప్రాజెక్టులు, పూర్తి కాని సాగునీటి పథకాలు ఇకపై ఉండవు. ప్రభుత్వం స్థిరంగా, నిరంతరంగా పనిచేయగలదు.ఆర్థిక లాభాలు , దీర్ఘకాలిక ప్రయోజనాలుఇప్పుడు కొంత లెక్కల గురించి మాట్లాడదాం. ఒక లోక్‌సభ ఎన్నికలకు 4,500 కోట్లు ఖర్చవుతాయని చెప్పాను. దేశంలో 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్నాయి. ఒక్కో రాష్ట్ర ఎన్నికలకు సగటున 500 కోట్లు ఖర్చవుతాయని అనుకుందాం. ఐదేళ్లలో ఈ ఖర్చు ఎంతో లెక్కించండి. సుమారు 18,000 కోట్ల రూపాయలు! ఇది కేవలం ప్రభుత్వ ఖర్చు మాత్రమే. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు వెచ్చించే డబ్బు ఇందులో కలపలేదు. ఈ భారీ మొత్తాన్ని ఒకేసారి ఎన్నికల ద్వారా సగానికి తగ్గించవచ్చు. ఆదా అయిన ప్రతి రూపాయి మన దేశ ప్రజల సంక్షేమం కోసం వినియోగించబడుతుంది. ఈ సంస్కరణ దీర్ఘకాలిక ప్రయోజనాలు కూడా అనేకం. పరిపాలనా సామర్థ్యం పెరుగుతుంది. అధికారులు ఎన్నికల నిర్వహణలో కాకుండా, అభివృద్ధి పనులపై దృష్టి పెడతారు. రాజకీయ అస్థిరత తగ్గుతుంది. ప్రజలు తమ ప్రతినిధులను ఐదేళ్ల పాటు పనిచేయనివ్వగలరు. ఇది ఒక స్థిరమైన, బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మిస్తుందనీ చెప్పకొచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూసంపూడి రవీందర్ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు , గల్లా సత్యనారాయణ , గెంటాల విద్యాసాగర్ , మంద సరస్వతి, తుమ్మ శివ , భూక్య శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కరణ కొత్తది కాదని మీకు తెలుసా?

చరిత్రలో ఈ విధానంఈ సంస్కరణ కొత్తది కాదని మీకు తెలుసా? 1950లలో మన దేశంలో లోక్‌సభ, రాష్ట్ర శాసనసభ ఎన్నికలు ఒకేసారి జరిగేవి. 1951-52, 1957, 1962లో ఈ విధానం విజయవంతంగా అమలైంది. కానీ, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలు కూలడం, మధ్యంతర ఎన్నికలు జరగడం వల్ల ఈ వ్యవస్థ ఆగిపోయింది. ఇప్పుడు మనం ఈ చారిత్రక విధానాన్ని మళ్లీ పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇది మన చరిత్రలో విజయవంతమైన విధానం. దీన్ని మళ్లీ అమలు చేయడం ద్వారా మనం భవిష్యత్తును సురక్షితం చేసుకోవచ్చు.ఆ రోజుల్లో ఎన్నికలు ఒకేసారి జరిగినప్పుడు, ప్రభుత్వాలు స్థిరంగా పనిచేశాయి. అభివృద్ధి పనులు వేగంగా జరిగాయి. ఆర్థిక వనరులు సమర్థవంతంగా వినియోగించబడ్డాయి. ఇప్పుడు మనం ఆ విధానాన్ని తిరిగి తీసుకొస్తే, ఆ లాభాలను మళ్లీ పొందవచ్చు. ప్రజలు ఈ చరిత్రను తెలుసుకోవాలి. ఈ సంస్కరణ వారి జీవనోపాధిని ఎలా మెరుగుపరుస్తుందో అర్థం చేసుకోవాలన్నారు.

## రామయ్యకు కోటి పైగా హుండీ ఆదాయం



**మహా భద్రాచలం:** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో గురువారం హుండీలను అధికారులు లెక్కించారు. హుండీల ద్వారా రు. 1,14,60,041 నగదు లభించగా, 133 గ్రాములు బంగారం, 1262 గ్రాములు వెండి లభించింది. ఇవి కాకుండా పెద్ద ఎత్తున విదేశీ కరెన్సీ లభించడం విశేషం. హుండీలలో కెనడా డాలర్స్ 50,యూ ఎస్ డాలర్స్ 293,సింగపూర్ డాలర్స్ 7,10 యూరోస్, బ్యాంకు అఫ్ మలేషియా 50 రింగిట్స్, 5 చైనా యువన్, 2 కతర్ రియాట్స్, 1 సౌదీ అరేబియాన్ రియాల్, 5 నేపాల్ రూపీస్, 10 దీరామ్స్ లభ్యం అయ్యాయి.

## ప్రతి కుటుంబాన్ని పార్టీ అండగా ఉంటుంది: భీమిరెడ్డి









**కూసుమంచి, మార్చి 20, మహా:** తెలంగాణ రాష్ట్రం పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా ఆదుకుంటుందని, అందులో భాగంగానే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వివిధ చికిత్సల అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)కి దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను ఆయా లబ్ధిదారులకు కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేసిన క్యాంప్ కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కూసుమంచి మండల నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసు మేరకు మంజూరైన 25 చెక్కులకు గాను రూ. 6. 89 లక్షలు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "అత్యవసర ఆరోగ్య సమస్యలున్న వారికి అపన్న హస్తంగా సీఎంఆర్ఎఫ్ నిధి ఉపయోగపడుతుందన్నారు. సీఎం సహాయ నిధి బాధితులకు భరోసా కలిగిస్తున్నది అని అన్నారు". తమకు సీఎంఆర్ఎఫ్ నిధులు రావడానికి సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఏర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, నాయకులు మొహమ్మద్ హాఫీజ్ ఉద్దీన్, మాదాసు ఉపేందర్ రావు, బారి వీరభద్రం, కంచర్ల జీవన్ రెడ్డి, ముల్కూరి శ్యామ్ సుందర్ రెడ్డి, మల్సూర్, బిక్షం నాయక్, చాట్ల సత్యనారాయణ, బిష్మ చారి, కణతల నాగయ్య, కొండ శ్రీనివాస్, యూత్ విభాగం బెల్లంకొండ శరత్ గౌడ్, ఆధురి శేఖర్ రెడ్డి, మొహమ్మద్ రఫీ, ధర్మతండా వడిత్య కుమార్ నాయక్, వడిత్య సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పది పరీక్షలు..

**కూసుమంచి, మార్చి 20, మహా:** పదవ తరగతి విద్యార్థిని , విద్యార్థులకు వార్షిక పరీక్షలు నిర్వహించుటకు రంగం సిద్ధమైంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరగనున్నాయి. అందులో భాగంగా కూసుమంచి మండలం మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖాధికారి తెలిపారు. కూసుమంచి %ూ% సెంటర్ నందు 160 మంది విద్యార్థిని, విద్యార్థులు, కూసుమంచి %దీ% సెంటర్ నందు 151 మంది విద్యార్థిని, విద్యార్థులు, నాయకన్ గూడెం సెంటర్ నందు 114 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మొత్తం కూసుమంచి మండలం నందు 425 మంది విద్యార్థినీ , విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. కూసుమంచి ఏ సెంటర్ కు చీఫ్ సూపర్డెంట్ (సీఎస్)గా ఆర్ వెంకట్ రెడ్డి, కూసుమంచి బి సెంటర్ కు ఎం రవీందర్ రెడ్డి, నాయకన్ గూడెం సెంటర్కు టి రాధాకృష్ణ వ్యవహరించనున్నారు. మండల విద్యాశాఖ అధికారి ఆర్ వీరస్వామి పర్యవేక్షణ అధికారిగా వ్యవహరించనున్నారు.ఈ మూడు సెంటర్ల నందు మొత్తం 24 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్లు గా వ్యవహరించనున్నారు.

# అర్చకులు, ఈ ఓ వివాదంపై విచారణ

**మహా భద్రాచలం:** భద్రాద్రి రామాలయంలో అర్చకులు, ఈ ఓ మధ్య చోటుచేసుకున్న వివాదంపై దేవాదాయ శాఖ కమిషనర్ విచారణకు ఆదేశించడంతో అసిస్టెంట్ కమిషనర్ కృష్ణవేణి గురువారం భద్రాచలం చేరుకొని విచారణ చేపట్టారు. ఈ విచారణకు అర్చకులు, ఈ ఓ రమాదేవి హాజరయ్యారు. శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలకు ముందు రామాలయంలో జరిగే వసంతోత్సవం, డోలోత్సవం కార్యక్రమాలకు అంకురార్పణ ఆలస్యం కావడానికి ఈ ఓ రమాదేవి కారణం అంటూ అర్చకులు ఆరోపించడంతో వివాదం ప్రారంభం అయింది.రామాలయంలో జరిగే అన్ని ఉత్సవాలను ముందుండి నడిపించాల్సిన బ్రహ్మ అయిన ఆలయ ఉప ప్రధాన అర్చకులు శ్రీనివాస రామానూజం ను కొన్ని ఆరోపణలతో మార్చి 9 న పర్ణశాల ఆలయానికి ఈ ఓ బదిలీ చేశారు. 10 న శ్రీనివాస రామానుజం ఈ ఓ కు జాయినింగ్ లేఖతో పాటు తాను బ్రహ్మ గా ఉండటం కారణంగా రామాలయంలో జరిగే వసంతోత్సవం, శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలలో పాల్గొనడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ, ఒక లేఖను ఈ ఓ కు సమర్పించారు. ఆ లేఖ పై ఇద్దరు ప్రధాన అర్చకులతో పాటు, స్థానాచార్యులు తమ అభిప్రాయం వ్రాస్తూ సంతకాలు చేశారు. అయినా ఈ ఓ స్పందించక పోవడంతో ఇద్దరు ప్రధాన అర్చకులు ఈ ఓ ని స్వయంగా పలుమార్లు కలిసి పరిస్థితి విన్నవించారు. అప్పటికి ఈ ఓ నుండి ఎటువంటి ఆదేశాలు రాకపోవడంతో మార్చ్ 13 వ తేది వసంతోత్సవానికి అంకురార్పణ రోజు బ్రహ్మ అయిన శ్రీనివాస రామానూజం లేకుండా అంకురార్పణ నిర్వహించకూడదని, ఆయన ఉత్సవాలలో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలని మరో లేఖను సమర్పించారు. కాని ఈ ఓ మొండికేయడంతో అర్చకులు అంకురార్పణ నిర్వహించకపోవడంతో ఎట్టకేలకు ఈ ఓ అనుమతి ఇచ్చారు. ఆలస్యంగా ఈ ఓ స్పందించడం కారణంగా సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కావాల్సిన అంకురార్పణ రాత్రి 9.30 కి ప్రారంభం అయింది. కాగా గురువారం విచారణకు ఆలయ ప్రధాన అర్చకులు విజయ రాఘవన్, రామ స్వరూప్, స్థానాచార్యులు స్థల సాయి, ఈ ఓ రమాదేవి హాజరయ్యారు. విచారణకు సంబంధించిన నివేదికను అసిస్టెంట్ కమీషనర్ కృష్ణవేణి కమిషనర్ కు సమర్పించనున్నారు. ఈ నివేదిక ఆధారంగా కమిషనర్ చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

### జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌లను

# ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**ఖమ్మం - మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్య ఉద్యోగం రాజకీయాలలో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వటం. ఎస్సీలను ఒకటి రెండు మూడు విభాగాలుగా వర్గీకరించి రిజర్వేషన్ ప్రకటించటం గురించి మంత్రి తుమ్మల నాగేశ్వరావు క్యాంపు కార్యాలయంలో గురువారం నగర కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక అభివృద్ధి సంక్షేమం రెండు కల్లుగా భావించి ఎన్నికలలో ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చడం జరిగింది ఆ హామీలు అన్నిటిని కూడా ప్రజల్లోకి చేరే విధంగా కార్యకర్తలు పాటుపడాలని అన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ భారత దేశంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు విద్య ఉద్యోగం రాజకీయాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించి అసెంబ్లీలో బిల్లు ఆమోదింపచేయడం చారిత్రాత్మక అంశమని, అదే విధంగా ఎన్నో ఏండ్లు గా పెండింగ్లో ఉన్న ఎస్సీలను మూడు భాగాలుగా వర్గీకరించి రిజర్వేషన్ కల్పించిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిది అని వీటిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలు నాయకులపై ఉందని అన్నారు. గౌరవ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు దిశ నిర్దేశం ప్రకారం ప్రతి గ్రామంలో మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నదని అన్నారు.
మేయర్ పునుకోల్లు నీరజ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దశాబ్దాల చరిత్ర గల పార్టీ అని ప్రతి కార్యకర్త సైనికుని లాగ పనిచేసి పార్టీ నీ అధికారంలోకి తేవడం జరిగిందని అన్నారు బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. అత్యంత పారదర్శక పరిపాలన అందిస్తున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది తెలంగాణ రాష్ట్రం ఒక్కటే అని అన్నారు. కమర్తపు మురళీ మాట్లాడుతూ %అ% బీసీ ల పక్షపాతిగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ కి బీసీలు జీవితాంతం ఋణ పడి ఉండాలని అన్నారు.



# నెల్లూరిని అభినందించిన కూసంపూడి

## పార్టీ నలుదిశలా అభివృద్ధి చెందాలి

**ఖమ్మం -మహా:** భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నెల్లూరి కోటేశ్వరరావును ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూసంపూడి రవీందర్ గురువారం కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానం చేసి, పార్టీ పటిష్ఠత కోసం కలిసికట్టుగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఖమ్మం జిల్లా రాజకీయాల్లో నెల్లూరి కోటేశ్వరరావు ఓ వినయశీల నాయకుడిగా పేరుపొందారు. పార్టీ శ్రేణులను సమగ్రంగా సమన్వయపరచే శక్తి కలిగిన నేతగా ఆయన రాణిస్తున్న సంగతి తెలిసిందే. గతంలోనే ఆయన పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి, భాజపా విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ముందుండారు. ఇప్పుడు అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, జిల్లాలో పార్టీని మరింత బలపడేలా తీర్చిదిద్దేందుకు నెల్లూరి ఉత్సాహంగా పనిచేయాలని కూసంపూడి సూచించారు.కూసంపూడి రవీందర్ మాట్లాడుతూ, "భారతీయ జనతా పార్టీని జిల్లాలో మరింత విస్తరించేందుకు, ప్రతి గ్రామానికి చేరువ చేసే బాధ్యత ఇప్పుడు నెల్లూరిగారిదే. పార్టీ శ్రేణులను సంఘటితం చేసి, ప్రజలకు మోదీ పాలనలో వచ్చిన లబ్ధులను వివరించేలా కార్యాచరణ రూపొందించాలి" అని సూచించారు."పార్టీని నలుదిశలా అభివృద్ధి చేయడానికి నాయకత్వం అత్యంత కీలకం. నాయకుడిగా నెల్లూరి జిల్లాలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లగల సత్తా కలవారు. కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేస్తే ఖమ్మంలో భాజపా మరింత బలపడే అవకాశం ఉంది" అని కూసంపూడి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా తరలివచ్చింది నాయకులు కార్యకర్తలు నెల్లూరిని ఘనంగా సన్మానించారు.







# మహిళలు ఆర్థికంగా ఎదిగితే సమానత్వం సాధిస్తారు

## వ్యాపారవేత్త ఆలోచనా ధోరణితో మహిళలు ముందుకు సాగాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెనుబల్లి , మార్చి -20, మహా:** సమాజంలో సమానత్వం రావాలంటే మహిళలు అన్ని రంగాలలో నైపుణ్య వ్యాపారం చేస్తూ ఆర్థిక బలం సాధిస్తే సాధ్యమవుతుందని, మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం వల్ల కుటుంబాలకు మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం పెనుబల్లి మండలంలో కలెక్టర్ పర్యటించారు. పెనుబల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉన్న మండల మహిళా సమాఖ్య భవనంలో ఉషోదయ, ఆదర్శ మహిళా సమాఖ్యలతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ప్రధాన ఎజెండా అంశాలు మహిళా అర్థిక పురోగతి, మహిళా శక్తి యూనిట్ల కార్యకలాపాలు, కొత్త గ్రూపుల ఏర్పాటు, బ్యాంక్ లింకేజీలు, పొదుపు, కొత్త యూనిట్ల గ్రౌడింగ్, వ్యాపారంలో అభివృద్ధి పలు అంశాలపై సభ్యులతో కలెక్టర్ చర్చించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళలు వారి కాళ్ల మీద వారు నిలబడేలా, వ్యాపార రంగంలో నిలదొక్కుకుని అర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం, అధికారులు అండగా ఉంటామని స్పష్టం చేశారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అనేక రకాల ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నదని, మహిళల అభివృద్ధి కోసం, ఆర్థిక పరిస్థితి మెరుగు కోసం, ఉద్యోగ అవకాశాలు, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో మహిళలకు ప్రోత్సహించడమే లక్ష్యంగా మహిళా శక్తి పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు వ్యాపార నిర్వహణలో పంచసూత్రాలు పొదుపుపై క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. సరియైన సమయంలో పొదుపు, అప్పులు చెల్లింపు, వసూలు, పూర్తి బాధ్యతతో పుస్తక నమోదు పాటిస్తూ ధైర్యంగా ముందడుగు వేసి పదిమందికి ఆదర్శంగా ఉండాలన్నారు. మహిళల సమానత్వం మన ఇంటి నుండే ప్రారంభం కావాలన్నారు. ఇంట్లో ఆడపిల్లలను, మగ పిల్లలను సమానంగా చూడాలని, సమానంగా చదివించాలని సూచించారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు . మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా, ఉపాధి, రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని సూచించారు. వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు ధైర్యం ఉండాలని, ప్రతి రూపాయిని ఆదాయం పెంచే కార్యక్రమాలకు ఉపమోగించుకొని వ్యాపారాలను అభివృద్ధి చేసుకొవాలని సూచించారు. జీవనోపాధి పెంపుదల, వ్యాపారాల నైపుణ్యాభివృద్ధికి అందించే సూచనలు, అనుభవాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు అవసరమైతే అదనపు శిక్షణా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. అంతకుముందు కలెక్టర్, పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామంలో ఇందిర మహిళా శక్తి పథకంలో ఎస్.హెచ్.జి. ద్వారా లబ్ధిపొందిన యూనిట్లు బిస్మిల్లా చికెన్ సెంటర్, కూల్ డ్రింక్స్ షాప్, సాయిబాబా కిరాణం ఫాపులను క్షేత్రస్థాయిలో సందర్శించారు. మహిళా శక్తి యూనిట్ల నిర్వహకురాలు ఫేక్ నాగుర్ బీ, మల్లెల సత్యశ్రీవాణి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. వ్యాపారం ఎలా నడుస్తుంది.. ధైర్యంగా ఉన్నారు కదా.. కుటుంబానికి కొంత ఆసరా వచ్చిందా.. ఆర్థిక లావాదేవాలు సరిచూసుకుంటూ ఆదాయం పెంచే మార్గం పై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రయాణంలో సాఫిగా సాగాలంటే ఇంధనం సమకూర్చికొనే బండి డైవర్ మీరే అని.. ఇబ్బందులు ఏమైనా ఉంటే బండిని నెట్టడానికి అధికారులుగా మేము తోడుగా ఉంటామని సరదాగా ఛలోక్తులతో వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, అన్నపూర్ణ, లింగాల జ్యోతి, ప్రతాప్, రాధిక , రవీంద్రనాయక్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో కారుణ్య నియామక పత్రాలు అందజేత




**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 20 ,మహా:** సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం (పర్సనల్), వెల్ఫేర్ ఛాంబర్లో కార్పొరేట్ ఏరియా లోని వివిధ డిపార్ట్మెంట్స్ నందు పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకం కోసం జిఎం (పర్సనల్) ఐఆర్, పిఎం అండ్ వెల్ఫేర్ కవితా నాయుడు ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా కవితా నాయుడు గారు మాట్లాడుతూ%ొ% సింగరేణి సంస్థ సి అండ్ ఎండి ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు కారుణ్య నియామకంలో భాగంగా గురువారం ముగ్గురికి(3) (గొల్ల అపర్ణ, చిలక శ్రీకాంత్, పి.మురళి కృష్ణ) నియామక పత్రాలు అందచేసినట్లు తెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అదృష్టమని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు. విధ్యార్హతల ప్రకారం అంతర్గతంగా కూడా చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న డిపెండెంట్లు మాట్లాడుతూ, నియామకములో భాగంగా ఉద్యోగం పొందినందుకు సింగరేణి సి అండ్ ఎండి ఎన్.బలరామ్, ఐఆర్ఎస్, డైరక్టర్ (పా) కే.వెంకటేశ్వర్లుకు మరియు ఉత్తర్వులు అందచేసిన జిఎం (పర్సనల్) ఐఆర్, పిఎం అండ్ వెల్ఫేర్ కవితా నాయుడులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రములో ఏజిఎం (పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, గుర్తింపు సంఘం (ఏఐటినయూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, డివై.పిఎం బి.సుశీల్ కుమార్, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్, సీనియర్ ఆసిస్టంట్ శ్యామ్ కిరణ్, సింధు శ్రీ పాల్గొన్నారు.

# నూతన గృహ నిర్మాణ స్థలంలో ప్రత్యేక ప్రార్థన



**నేలకొండపల్లి, మార్చి 20 మహా:** యెహోవా ఇల్లు కట్టించని ఎడల కట్టువాని ప్రయాసము వ్యర్థమేనని దైవజనులు పాస్టర్.వి. డేవిడ్ రాజ్ వెల్లడించారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని కొత్త కొత్తూరు గ్రామంలో కాలపంగు బాబురావు నిర్మించబోతున్న నూతన గృహ నిర్మాణం కొరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ లోకాన్ని విడిచి దేవుని సన్నిధిలో చేరిన తల్లిదండ్రులను జ్ఞాపకం చేసుకున్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పరలోకపు గవిని ప్రార్థన మందిరం సంఘ కాపరి...సంఘ సభ్యుల మధ్య నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా దైవజనులు డేవిడ్ రాజ్ మాట్లాడుతూ...త్రియేక దేవుడు ఈ స్థలాన్ని స్వధీనపరుచుకుని... దూతలను కాపలా ఉంచి నడిపించాలని కోరారు. యెహోవా ఇల్లు కట్టించని ఎడల కట్టువారి ప్రయాసము వ్యర్థమేనని వెల్లడించారు.దేవుడైన యేసుక్రీస్తు ఈ స్థలాన్ని స్వాధీన పరుచుకుని ప్రారంభం మొదలుకొని ప్రారంభోత్సవం వరకు నిరంతరం కాపుదల తోడు ఉండి నడిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పరలోకవిని ప్రార్థన మందిరం సంఘ సభ్యులు, కుటుంబ సభ్యులు,గృహ నిర్మాణ ప్లానర్,గృహ నిర్మాణ పని వారు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటంలో నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి



**నేలకొండపల్లి, మార్చి 20 మహా:** ప్రజా పోరాటంలో బిజెపి నాయకులు కార్యకర్తలు రాబోయే ఎన్నికల్లో సిద్ధంగా ఉండాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సీనియర్ బిజెపి నాయకుడు దుర్గారావు గృహంలో బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారానికి బిజెపి నాయకులు పోరాడుతూ రాబోయే సర్పంచి ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించి నిలవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా బూత్ అధ్యక్షులు పనిచేయాలని అన్నారు. బిజెపి మండల కమిటీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో కుసంపూడి రవీందర్,అనంత ఉపేందర్ గౌడ్,భువనాశి దుర్గారావు, మన్నే క్రిష్ణయ్య,మహిళా మోర్చా అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ,అల్లి. భూలక్ష్మి,సురేపల్లి జ్ఞానరాత్నం,గెల్లా చక్రపాణి, ఎలిగేటి గిరి,తేజవత్ నాగరాజు, తోగటి నాగచారి,కందరబోయిన గోపి. దుద్దుకూరు కార్తీక్, సుదర్శన్ మిశ్రా,బెనర్జీ,నాని రాఘవ,రవీందర్, యుగేందర్,జొన్నలగడ్డ ఇస్లావత్ నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులు టెన్త్‌లో 10/10 గ్రేడ్ ఉత్తీర్ణత సాధించాలి

## ఏకాగ్రతతో మనసు పెట్టి ప్రశాంతంగా పరీక్ష రాయండి: ఐటిడిఎ పిఓ రాహుల్

## విద్యార్థులతో కలిసి భోజనం

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 20 , మహా:** గిరిజన విద్యార్థిని, విద్యార్థులు మనసులో ఎటువంటి భయాందోళనలు పెట్టుకోకుండా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ధైర్యంగా ఏకాగ్రతతో మనసు పెట్టి ప్రత్యేక దృష్టి సారించి పరీక్షలు బాగా రాసి, 10/10 గ్రేడ్ లో పాస్ కావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ విద్యార్థులకు సూచించారు. గురువారం

సర్వారం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలోని పరిసరాలు విద్యార్థుల క్రీడలను పరిశీలించి విద్యార్థులతో కలిసి షటిల్ బ్యాట్మెంటన్ ఆడిన అనంతరం పదవ తరగతి పిల్లలకు హాల్ టికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ రేపటినుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్నందున పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకోవాలని, బయలుదేరేటప్పుడు హాల్ టికెట్ మరియు పరీక్ష ప్యాడ్ అవసరమైన వస్తువులన్నీ సరిచూసుకొని వెళ్లాలని అన్నారు. గిరిజన విద్యార్థులు పరీక్షలు మంచిగా రాస్తే మీకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, మనస్ఫూర్తిగా బెస్ట్ విషెస్ తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసే ఈ పరీక్షలు మీరు ప్రశాంతంగా వ్రాసేందుకు సంబంధిత హెచ్ఎం, ఉపాధ్యాయులు అన్ని ఏర్పాట్లు చేశారని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కావద్దని, భయపడవద్దని, నిర్భయంగా ధైర్యంగా పరీక్షలు రాయాలని, ఈ పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి మైలురాయని, ఈ మైలురాయిని అధిగమించడానికి మీరు ఎంత దృఢంగా నిలబడతారో మీ ఉజ్వల భవిష్యత్తుకు ఆధారపడి ఉంటుందని, విద్యార్థులు ఈ పరీక్షల సమయంలో ధైర్యంతో ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడం ద్వారా విజయం సాధిస్తారని, పరీక్షల్లో విజయం సాధించడానికి ప్రణాళికబద్ధంగా చదివి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పరీక్షలు అంటే భయపడకుండా అన్ని ప్రశ్నలకు స్పష్టంగా సమాధానాలు రాయాలని, ముందుగా వచ్చిన ప్రతి ప్రశ్నకు సమాధానాలు రాసుకోవాలని, ప్రీ ఫైనల్ పరీక్షలలో బాగా రాసిన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని, ప్రీ ఫైనల్ పరీక్షలు ధైర్యంగా ఎలా రాశారో ఈ పరీక్షలను కూడా ఎటువంటి భయాలను మనసులో పెట్టుకోకుండా ధైర్యంగా రాయాలని అన్నారు. సంబంధిత ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్ట్ టీచర్లు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, పరీక్షలు ఉదయం 9:30 నిమిషముల నుండి ప్రారంభం అవుతున్నందున విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు సకాలంలో ఉదయం 9 గంటల లోపు చేరవేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పిల్లల వెంట పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్లడానికి ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని,విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి ఎంతో ప్రతిష్టాత్మకమైన పరీక్షల్ని ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని, పరీక్షలు జరుగు సమయంలో వైద్య సిబ్బంది ప్రతి పరీక్షా కేంద్రంలో అందుబాటులో ఉండాలని,పారిశుద్ధ్యం, త్రాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం,తప్పనిసరిగా ఉండాలని, విద్యార్థిని విద్యార్థులు అస్వస్థతకు గురి అయితే తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు ఆస్కారం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించి ఐటిడీఏకు మంచి పేరు తేవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పిల్లలందరూ ఎటువంటి భయం లేకుండా, ఒత్తిడికి గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పరీక్షలు బాగా రాసి



నూరు శాతం ఫలితాలు సాధించి రాష్ట్రంలోని ఐటీడీఏల కంటే భద్రాచలం ఐటీడీఏ లోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించి అగ్రస్థానంలో నిలపాలని ఆయన తెలుపుతూ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు దీవెనలు అందిస్తున్నానని ఆయన తెలుపుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో, వసతి గృహాలలో, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సంబంధిత స్పెషలాఫీసర్లు అందరూ పదవ తరగతి పరీక్షలు బాగా రాసి మంచి రిజల్ట్ తెచ్చేలా శుభాకాంక్షలు మరియు బెస్ట్ విషెస్ తెలుపుతున్నారని అందరి నమ్మకాన్ని గిరిజన విద్యార్థిని విద్యార్థులు వమ్ము చేయకుండా రిజల్ట్ బాగా వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాలల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందిస్తున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకుని భోజనం చేశారు. అనంతరం క్రీడాకారులకు క్రీడలకు సంబంధించిన మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏటీడీవో చంద్రమోహన్, క్రీడల అధికారి గోపాలరావు, పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.